క్లుప్తంగా

మంత్రులకు కాంగ్రెస్ నేతల సన్మానం



మంత్రులను సన్మానిస్తున్న నాయకులు

నర్సాపూర్: మంత్రులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. దౌల్తాబాద్‌లో పీహెచ్‌సీ నూతన భవనం ప్రారంభించేందుకు మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ గురువారం నర్సాపూర్ మీదుగా వెళ్తుండగా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డితో పాటు పలువురు నాయకులు ఎస్‌బీఐ చౌరస్తాలో పుష్ప గుచ్ఛా లతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం అందరూ కలిసి దౌల్తాబాద్‌కు వెళ్లారు.

జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు



వరిగుంతంలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

కౌల్దారం(నర్సాపూర్): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. గురువారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికీ తిరుగుతూ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాని, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, గ్రామ బూత్ అధ్యక్షుడు కష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజు గడువు పొడిగింపు

పాపన్నపేట(మెదక్): ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగించినట్లు పాపన్నపేట ఉన్నత పాఠశాల కో–ఆర్డినేటర్ మహేశ్వర్, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ రియాజ్ గురువారం తెలిపారు. గతంలో సెప్టెంబర్ 30 వరకు చివరి తేదీ ఉండగా, రూ.200 జరిమానాతో ఈ నెల 30వరకు పొడిగించినట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 99123 35581నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

రైస్‌మిల్లు వేలం



వేలం నిర్వహిస్తున్న ప్రతినిధులు

పాపన్నపేట(మెదక్): కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో గల రైస్‌మిల్లు లీజుకు గురువారం వేలంపాట నిర్వహించగా రూ.6.70 లక్షలకు ఖరారైంది. యేడాది పాటు ఒప్పందం గల ఈ లీజు కోసం 9 మంది మిల్లర్లు వేలం పాటలో పాల్గొన్నారు. అందరి కంటే ఎక్కువ వేలం పాడి పాండురంగం లీజును దక్కించుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ త్యార్ల రమేశ్, సీఈఓ వెంకటేశ్వర్లు, కో–ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫయాజొద్దీన్, డైరెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్ రవి, మాజీ జెడ్పీటీసీ మల్లప్ప, సిబ్బంది, మిల్లర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు



గాయపడిన గౌస్

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ కో–ఆప్షన్ సభ్యుడు గౌస్ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బుధవారం వారు పెళ్లి చూపుల కోసం వేములవాడకు వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో సిరిసిల్ల వద్ద ఓ కారు ఢీకొనడంతో కారులో ఉన్న ఎనిమిది మందికి గాయపడ్డారు. రోడ్డుపై ఆరబోసిన ధాన్యం రాశులే ఈ ప్రమాదానికి కారణమని వాపోయారు.

ప్లాస్టిక్‌ను నివారిద్దాం

నర్సాపూర్: తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు వాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ రామకృష్ణారావు హెచ్చరించారు. పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించిన 120 మైక్రాన్ల కంటె తక్కువ ఉండె ప్లాస్టిక్ కవర్లు ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. వినియోగించే దుకాణాలపై జరిమానా విధించడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామన్నారు. పట్టణంలోని వ్యాపారులు తమతో సహకరించాలని ఆయన కోరారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

● నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



వెంకట్రావుపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు నష్టపోకుండా ఉండేందుకు తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వెంకట్రావుపేట, నాగ్సాన్‌పల్లి, సలాబత్‌పూర్‌లో ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వరి, కందులు, మొక్కజొన్నకు బోనస్ ఇవ్వాలన్నారు. కేవలం సన్న వరికి మాత్రమే బోనస్ ఇస్తామనడం సరికాదన్నారు. సన్న ధాన్యానికి కొలతలు వేసి బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులకు నష్టం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, ఏఓ స్వప్న, ఏపీఎం సంగమేశ్వర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్, మాజీ ఎంపీపీ యాదాగౌడ్, ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్త, మాజీ సర్పంచ్ ఎల్లం, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, నాయకులు కాంతారావు, పాష, సలీం, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, కుత్‌బొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రూ. 5 వందల బోనస్ కేవలం సన్నాలకు మాత్రమే కాకుండా, అన్నిరకాల వడ్లకు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, శీలాంపల్లి, చిలప్‌చెడ్, చిట్కుల్, చండూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముసాద్దిక్, ఏఈఓలు కృష్ణవేణి, భూపాల్, ఐకేపీ ఏపీఎం ప్రేమలత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్



వాగ్వాదానికి దిగిన ఇరుపార్టీల నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం రసాభాసగా మారింది. గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెద్దగొట్టిముక్ల, శివ్వంపేట, రత్నాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే ఎమ్మెల్యేకు ఆలస్యం కావడంతో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా పెద్దగొట్టిముక్లలో కొనుగోలు కేంద్రాన్ని ఎలా ప్రారంభిస్తారంటూ పీఏసీఎస్ డైరెక్టర్ యాదగౌడ్ శివ్వంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో ఇరుపార్టీల నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు ఇరుపార్టీల నాయకులకు నచ్చచెప్పారు. రత్నాపూర్‌లో శివ్వంపేట పీఏసీఎస్ సీఈఓ మధు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేను అగౌరవపరుస్తూ పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించడంపై బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ యాదగౌడ్ తీవ్రంగా ఖండించారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

● మంత్రులకు నాయకుల వినతి



మంత్రులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కౌల్దారం(నర్సాపూర్): మండల అభివృద్ధికి రూ.5.60 కోట్ల నిధులు మంజూరు చేయాలంటూ కాంగ్రెస్ మండల నాయకులు గురువారం రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం కోసం నర్సాపూర్ నుంచి మెదక్ వెళ్తున్న మంత్రులను మండలంలోని రాంపూర్ గ్రామం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. మండలంలో తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి రూ.60 లక్షలు, గ్రామాల్లో బీసీ కమిటీ భవనాల నిర్మాణానికి రూ.1.50 కోట్లు, సీసీ రోడ్లు మురికి కాల్వల నిర్మాణానికి రూ.1.50 కోట్లు, పాఠశాల ప్రహరీల నిర్మాణం కోసం రూ.2 కోట్లు మంజూరు చేయాలని మంత్రులను కోరారు. మంత్రులను కలిసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నాయకులు వెంకట్ గౌడ్ (గజిని), కోణాపురం మల్లేశం, మహేందర్ రెడ్డి, శేఖర్, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో నాయకత్వ లక్షణాలు



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ కలెక్టరేట్: జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్)తో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. గురువారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ హాజరై మాట్లాడారు. సమైక్యత భావం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల కర్తవ్యం, ఉన్నత చదువులలో ప్రభుత్వ ఉద్యోగాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్‌ఎస్‌ఎస్ చైర్మన్ హుస్సేన్, సీఐ మధుసూదన్ గౌడ్, భరోసా కేంద్రం అధికారులు శ్వేత, సౌమ్య, చరిత్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ క్విజ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మెదక్ కలెక్టరేట్: భారత రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో 90 వసంతాల క్విజ్ రాష్ట్ర స్థాయి పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. గురువారం మెదక్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. కళాశాలలోని బీకామ్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు కావ్య, వైష్ణవీ ఎంపికై నట్లు తెలిపారు. నవంబర్ 18న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. అలాగే అధ్యాపకులు డా.శరత్ రెడ్డి, డా.చంద్ర శేఖర్, శ్రీనివాస్, హరిత, రఫీక్ విద్యార్థినులను అభినందించారు.

ఆల్ ఇండియా ఫెన్సింగ్ పోటీలకు..

చేగుంట (తూప్రాన్): ఆల్ ఇండియా యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీలకు జిల్లా నుంచి ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ కర్ణం గణేశ్ రవికుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కూకట్‌పల్లి జేఎన్టీయూ కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరిగిన యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు.

అనుమతి లేని పాఠశాలపై చర్యలు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని ప్రైవేటు పాఠశాలలో అనుమతులు లేని తరగతులలో ఉన్న విద్యార్థులను ఇతర పాఠశాలలో చేర్పించామని ఎంఈఓ తారాసింగ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ జ్యోతి పట్టణంలోని అక్షర ప్లానెట్ పాఠశాలలో ఇటీవల తనిఖీ చేశారని ఆయన చెప్పారు. పాఠశాలకు శ్రీమాతా పబ్లిక్ స్కూలుగా అనుమతులు ఉండగా అక్షర ప్లానెట్ స్కూల్ బోర్డు ఏర్పాటు చేసినట్లు తేలిందని ఆయన చెప్పారు. అలాగే అనుమతి కంటే ఎక్కువ తరగుతులు నిర్వహిస్తుండటంతో చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా పాఠశాల బోర్డు మార్పు చేయించామని, 8, 9 తరగతుల విద్యార్థులను మరో ప్రైవేటు పాఠశాలకు కేటాయించామని తారాసింగ్ వివరించారు. ఆయన వెంట విద్యా శాఖ ఎంఐఎస్ సుధాకర్, సీఆర్‌పీ భైరవ్ రెడ్డిలు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



పంటను పరిశీలిస్తున్న ఏఓ

చిన్నశంకరంపేట(మెదక్): అకాల వర్షాలతో వరి పంట సంరక్షణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని నార్సింగి ఏఓ యాదగిరి కోరారు. గురువారం నార్సింగి మండల కేంద్రంతో పాటు నర్సంపల్లి శివారులోని పంట పొలాలను పరిశీలించారు. వర్షాకాలం పంటలకు తెగుల్ల బెడద ఎక్కువగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలతో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఆయన వెంట ఏఈఓ విజృంభణ ఉన్నారు.

'బాల వికాస' భరోసా

హుస్నాబాద్: అనాథలైన వృద్ధులకు బాల వికాస సంస్థ అండగా నిలుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి రాణి చెప్పారు. పట్టణంలో పలువురు వృద్ధులు, దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు, దుప్పట్లు, అలాగే పిల్లలకు నోట్ పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలక్క సహకారం, పలువురు దాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు పద్మ, హరీశ్, రాజిరెడ్డి, ఎండీ హుస్సేన్, బాల వికాస ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవాభావం అవసరం

కోహెడ(హుస్నాబాద్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆదర్శ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 'సేవ్ ద లైఫ్' ఫౌండేషన్ సహకారంతో గురువారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ.. యువకులు స్వచ్ఛందగా వచ్చి రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. యువత సేవా భావం అలవచ్చుకోవాలని కోరారు. అనంతరం సిబ్బందితో కలిసి ఆయన రక్తదానం చేశారు. కార్యక్రమంలో యశోద శైలజ, అంజయ్య, సిద్ధరామప్ప పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **యువకులకు సన్మానం**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన బేగరి సుధాకర్, కుమ్మరి వినోద్ డీఎస్సీ ఎస్జీటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించినందుకు గురువారం పంచాయతీ కార్యదర్శి తిరుపతి, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి, నాయకులు విఠల్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సహాయం అందజేత**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని కుకునూర్ గ్రామానికి చెందిన మంద నాగులు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి నీలం మధుముదిరాజ్ రూ.5 వేలు ఆర్థిక సాయం ప్రకటించగా ముదిరాజ్ సంఘం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కిషన్, శేఖర్, నరేశ్, భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు రావొద్దు**

పెద్దశంకరంపేట(మెదక్): వరిధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గ్రేస్‌బాయి ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులకు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ.శరణప్ప. ఏపియం గోపాల్, పీఏసిఎస్ సీఈఓ రవీందర్ తదితరులున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



అల్లాదుర్గం(మెదక్): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

అల్లాదుర్గం(మెదక్)/నిజాంపేట(మెదక్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని తహసీల్దార్ మల్లయ్య రైతులకు సూచించారు. మండల పరిధిలోని సీతానగర్, కాయిదంపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, కాంగ్రెస్ నేలతు బల్‌రాం, శేషారెడ్డి, సీసీ బాబూరావ్, మాజీ సర్పంచ్‌లు బేతయ్య, సంగమేశ్వర్, నాయకులు మహేశ్, భాస్కర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్, నగరంతండాలలో గురువారం రామయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటస్వామి గౌడ్, నగేశ్ యాదవ్, రవి నాయక్, అరుణ్, రాజు యాదవ్, రైతులు ఆంజనేయులు, మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని చందంపేట సహకార సంఘం చైర్మన్ చింతల సత్యనారాయణ కోరారు. గురువారం మండలంలోని చందంపేట, రుద్రారం, సూరారం, ధరిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పోచాగౌడ్, రామక్రిష్ణ, వెంకటేశం, మల్లారెడ్డి, సేకమ్మ, సీఓఈ పాషా, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, సిద్దిరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతీ సిమెంట్‌తో మెరుగైన నిర్మాణాలు



మాట్లాడుతున్న సతీష్‌కుమార్

చిన్నశంకరంపేట(మెదక్): సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్న భారతీ సిమెంట్ వినియోగదారుల ప్రయోజనాల కోసం వికాట్ గ్రూప్ భారతీ అల్ట్రాఫాస్ట్ సిమెంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మార్కెటింగ్ మేనేజర్ సతీష్ కుమార్ అన్నారు. చిన్నశంకరంపేట మండలంలోని గవ్వలపల్లిలో గురువారం శ్రీరామలింగేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ సిమెంట్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఇంజినీర్స్, తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోని 12 దేశాల్లో భారతీ గ్రూప్ సిమెంట్ విస్తరించి ఉందన్నారు. తెలంగాణలో భారతీ అల్ట్రాఫాస్ట్ సిమెంట్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతీ అల్ట్రా ఫాస్ట్ సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందన్నారు. నిర్మాణాల నాణ్యతను పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీలకు రూ.లక్ష ప్రమాద బీమా పత్రాలను అందించారు. కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ శ్రీకాంత్, డీలర్ లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ప్రగతికి కృషి చేయాలి



అధికారులతో సమీక్ష చేస్తున్న మున్సిపల్ చైర్మన్, పాల్గొన్న కమిషనర్ తదితరులు

నర్సాపూర్: స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు అధికారులు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష చేశారు. మహిళలకు ప్రభుత్వం నుంచి అందించే రుణాల వివరాలు తెలియజేయడంతో పాటు చిరు వ్యాపారాలు, కుటీర పరిశ్రమలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో మెప్మా పీడీ ఇందిర, ఇతర శాఖల అధికారులు దేవపాల, అనిత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులు రద్దు చేయాలి



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డీఈఓ రాధాకిషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫిట్‌నెస్ లేని బస్సుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్నారని వాపోయారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థిని మృతిచెందిందని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, భానుల పాల్గొన్నారు.

బండరాయితో మోదీ ఆపై నిప్పపెట్టి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి

● గుర్తు తెలియని యువకుడు దారుణ హత్య

చిన్నశంకరంపేట(మెదక్): గుర్తు తెలియని యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి వెనుక ద్వారం వరండాపై గుర్తు తెలియని యువకుడు(25)ని బండారాయితో తలపై మోదీ హత్య చేశారు. అపై ఆనవాళ్లు దొరకకుండా శరీరంపై నిప్పుపెట్టారు. గురువారం ఉదయం ఆస్పత్రికి వచ్చిన వైద్య సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం అందించారు. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్, రామాయంపేట సీఐ వెంకటరాజంగౌడ్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. మెదక్ క్లూస్ టీమ్ సభ్యులు వివరాలు సేకరించారు. తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీస్‌లకు పలు సూచనలు చేశారు. మృతి చెందిన యువకుడి వివరాల కోసం విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలో సమస్యలు పరిష్కరిస్తా

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రీతమ్, నర్సారెడ్డి

గజ్వేల్‌రూరల్: పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన ప్రీతమ్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో గురువారం ఆ కళాశాలను సందర్శించారు. డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డితో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, హాస్టల్‌లోని డైనింగ్ హాల్, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రీతమ్ మాట్లాడుతూ తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థినేనని చెప్పారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణారావుతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి అక్కడే బసచేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264